
VEGA
JEWELLERS
దివిలోనైనా... భువిలోనైనా.. వేగ తోడుంటే
వివాహం వైభోగం అవుతుంది.
ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | USA
follow us vegajewellers

# కలం కౌంటర్
KALAM COUNTER TELUGU DAILY
తెలుగు దినపత్రిక

సంపుటి : 9 సంచిక : 247
పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor
శనివారం 14 ఫిబ్రవరి 2026




## ఆధ్యాత్మిక సేవారత్న అవార్డు గ్రహీతకు శుభాకాంక్షలు



శ్రీ చిన్ని రామసత్యనారాయణ గారు
అధ్యక్షులు: ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ






**శ్రీ పేరూరి గాంధీ గారు**
ఉపాధ్యక్షులు
ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ

- అధ్యక్షులు : శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి నిత్య అన్నసత్ర సమాజం, అన్నవరం
- ఛైర్మన్ : ఉమామహేశ్వర దేవస్థానం, తేటగుంట
- అడిషనల్ జనరల్ సెక్రటరీ : కాశీ అన్నపూర్ణ వీసవీ నిత్యాన్నసత్రం మరియు వృద్ధాశ్రమము

ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు, సేవా తత్పరులు... స్నేహశీలి...
అన్నవరం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి నిత్యాన్న సత్ర సమాజం అధ్యక్షులు శ్రీ **పేరూరి గాంధీ** గారు
పెనుగొండలో... ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు
శ్రీ **చిన్ని రామ సత్యనారాయణ** గారి చేతులు మీదుగా
ఆధ్యాత్మిక సేవారత్న అవార్డు అందుకున్న సందర్భంగా **శుభాకాంక్షలు**

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి నిత్య అన్నసత్ర సమాజం - అన్నవరం

| ఉపాధ్యక్షులు : | కార్యదర్శి : | కోశాధికారి : | సహాయ కార్యదర్శి: |
|---|---|---|---|
| **దాసరి జగ్గరాజు** | **రేపాక రామ సత్యనారాయణ** | **తల్లం సత్యారావు** | **దాసరి సత్యనారాయణ** |
| తుని | అనకాపల్లి | బెండపూడి | అన్నవరం |

మరియు
**కమిటీ సభ్యులు :**

| | | |
|---|---|---|
| **పేరూరి కృష్ణ** (లాయరు) తేటగుంట | **చంటి** తేటగుంట | **వి. బుచ్చిరాజు** తేటగుంట |

మరియు

## శ్రీ కాశీ అన్నపూర్ణ వాసవీ ఆర్యవైశ్య నిత్యాన్న సత్రం మరియు వృద్ధాశ్రమము

## తిరుపతి, కాశీ, షిరిడీ, హరిద్వార్ కమిటీ, కమిటీ సభ్యులు అందరూ

## రాష్ట్రంలో సైబర్ నేరాలు అరికట్టడానికి వ్యూహాన్ని అమలు చేస్తున్నాం - హోం మంత్రి అనిత



**అమరావతి,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో వైసీపీ సైబర్ నేరాలు గత కొన్ని సంవత్సరాలుగా పెరుగుతున్న ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పిన హోం మంత్రి అనిత రాష్ట్రంలో సైబర్ నేరాలు అరికట్టడానికి సమగ్ర బహుముఖ వ్యూహాన్ని అమలు చేస్తున్నాం. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. 1930 హెల్ప్ లైన్ ఏర్పాటు చేసి, చర్యలు తీసుకుంటున్నాం. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పై పోలీసులకు శిక్షణ కూడా ఇస్తున్నాం. మౌలిక సదుపాయాలను పరిష్కరిస్తున్నాం. సైబర్ మోసాల నివారణ కేంద్రాలను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం డిజిటల్ అరెస్టులు, సైబర్ నేరాలు అరికట్టడానికి విస్తృతమైన అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నాం. జిల్లా పోలీసుల సమన్వయంతో నిఘి వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తుంది. డిజిటల్ అరెస్టులపై ప్రత్యేకంగా దృష్టి సారించాం. 2025 నుండి అక్టోబర్ నెలలో సైబర్ భద్రత అవగాహన నెలగా పాటించడం జరుగుతుంది. 1596 అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసాం. ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్ లో లో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగింది. అతి త్వరలోనే ఏర్పాటు చేస్తాం. సైబర్ నేరగాళ్లు ఎక్కడుంటారో తెలియదు, ఏం చేస్తారో తెలియదు. బాగా చదువుకున్న విద్యావంతులే సైబర్ నేరగాళ్ల వలలో పడుతున్నారు. డిజిటల్ అరెస్టులు పేరుతో సైబర్ నేరగాళ్లు భయపెడతారు. సీనియర్ సిటిజన్స్ ఎక్కువ బాధితులు అవుతున్నారు. డిజిటల్ అరెస్టులు చేయడానికి సైబర్ నేరగాళ్లు ప్రయత్నిస్తే వెంటనే 1930 నెంబర్ కు ఫోన్ చేయండి. పోలీసులు అప్రమత్తమే, మీ వద్దకు వస్తారు. ఒక్కసారి క్లిక్ చేసేటప్పుడు ఆలోచన చేయండి ఉద్యోగాలు పేరుతో ఎర వేస్తున్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజల్లో కూడా అవగాహన ఉండాలి. సోషల్ మీడియా వ్యసనం కూడా పిల్లల్లో ఎక్కువవుతుంది పాఠశాలను మరియు కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమంలో ఏర్పాటు చేశాం. విద్యార్థులకు సైబర్ నేరాలపై కౌన్సిలింగ్ ఏర్పాటు చేస్తున్నాము. సోషల్ మీడియాపై ప్రత్యేకంగా ఒక టీమ్ కూడా తీసుకు రావడం జరిగింది. మంత్రులు బృందంతో ఒక సబ్ కమిటీ కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఆ సబ్ కమిటీ రెండు సమావేశాలు కూడా జరిగాయి. సోషల్ మీడియా ప్రభావం కంట్రోల్ చేయడానికి తీసుకోవాల్సిన నిర్ణయాలపై చర్చించాం.


## వైభవంగా శ్రీ కోదండ రామునికి లక్ష తులసి పూజ





**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు శ్రీ పొట్టి శ్రీరాములు బజారునందు ఉన్న శ్రీ కోదండ రామాలయంలో శుక్రవారం ఎంతో వైభవంగా శ్రీ కోదండ రామునికి లక్ష తులసి పూజ నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీ కోదండరామ స్వామి వారిని, శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారిని, శ్రీ సత్యనారాయణ స్వామి, శ్రీ లక్ష్మీ అమ్మవారిని, శ్రీ సరస్వతి అమ్మవారిని వివిధ రకాల పూలతో కన్నుల పండుగగా అలంకరించారు. మహిళా భక్తులు భక్తిశ్రద్ధలతో తులసీ దళాలను శుభ్రపరిచి స్వామివారికి అందజేశారు. మరి కొంతమంది మహిళా భక్తులు విష్ణు సహస్రనామ పారాయణాన్ని పఠించారు. లక్ష తులసి పూజ అనంతరం శ్రీ కోదండ రాముడిని భక్తులు దర్శించుకున్నారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రెసిడెంట్ మురారిశెట్టి వెంకట సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి మురారిశెట్టి, ఆలయ కమిటీ సభ్యులు, నగర ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.


## రామకృష్ణను సన్మానించిన ఎమ్మెల్యే ఇంటూరి



**అమరావతి,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఇటీవల జి.రామకృష్ణ ఎన్నికయ్యారు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో రామకృష్ణను కలిసి సత్కరించారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ఆయనను అభినందించారు. ఉద్యోగులకు అండగా నిలుస్తూ.... వారికి, ప్రభుత్వానికి మధ్య వారధిగా వ్యవహరించాలని ఆకాంక్షించారు.

# సంక్షేమం- అభివృద్ధి సమతూకం

- 20 నెలల్లో ఎంతో చేశాం..భవిష్యత్తులో మరింత చేస్తాం
- రూ. లక్ష కోట్లతో ఉద్యాన హబ్ గా రాయలసీమ అభివృద్ధి
- గాడిలో విద్యుత్ వ్యవస్థ - తొలిసారిగా విద్యుత్ ఛార్జీల ట్రూడౌన్
- జనాభా నిర్వహణ కోసం ఈ సెషన్ లోనే పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీ
- నల్లమల సాగర్ పై తెలంగాణ అభ్యంతరాలు ఎందుకు
- ఫ్యాక్షన్ మనస్తత్వంతోనే హెరిటేజ్ సంస్థపై ఆరోపణలు
- గత పాలనలో జరిగిన మద్యం స్కాంను సుప్రీం కోర్టు కూడా తప్పు పట్టింది
- గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



**అమరావతి,కలంకౌంటర్ :** కూటమి అధికారంలోకి వచ్చాక సంక్షేమం- అభివృద్ధి సమతూకంగా సుపరిపాలన ప్రజలకు అందుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఎన్నికల్లో వాగ్దానాలను అమలు చేస్తూ రాష్ట్రాన్ని గాడిలో పెట్టడంతో పాటు...అభివృద్ధి బాట పట్టించామని వెల్లడించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంలో భాగంగా అసెంబ్లీలో శుక్రవారం చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడారు. గత 20 నెలలుగా కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి-సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. గత ప్రభుత్వ పాలన వల్ల కలిగిన ఇబ్బందులను ఎలా అధిగమించింది వెల్లడించారు. నాటి ప్రభుత్వం చేసిన దురాగతాలను ఎండగట్టారు. రాష్ట్రంలో అభివృద్ధి-సంక్షేమాన్ని అడ్డుకునేలా కొందరు కుట్రలు పన్నుతున్నారని సీఎం చంద్రబాబు శాసన సభలో అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."గత పాలనలో జరిగిన విధ్వంసం నుంచి రాష్ట్రం ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం టీడీపీ, బీజేపీ, జనసేన కలిసి పని చేశాయి. గత ప్రభుత్వ హయాంలో పాలకులు అసెంబ్లీలో అవమానించిన తీరుకు కన్నీళ్లు పెట్టుకున్నాను. 2019-24 మధ్య నాలాగే చాలా మంది కన్నీళ్లు పెట్టుకున్న పరిస్థితి. విశాఖ వెళ్తే పవన్ కల్యాణ్‌ను అడ్డుకున్నారు. గతంలో అరాచకాలు చేసిన వాళ్లు ఇప్పుడు నీతులు చెబుతున్నారు. ప్రజలు ప్రతీ అంశాన్నీ గమనిస్తూనే సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటారు. దాని ఫలితమే కూటమి అద్భుత విజయం. రాష్ట్రంలో జరిగిన విధ్వంసంపై అధికారంలోకి వస్తూనే 7 శ్వేత పత్రాలను విడుదల చేశాం. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని ఆదుకున్న కేంద్రానికి ధన్యవాదాలు. నెలకు రూ. 2,750 కోట్ల మేర ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌గా అందిస్తున్నాం. ఏడాదికి రూ.33 వేల కోట్ల మేర నిధులు వెచ్చిస్తున్నాం. తల్లికి వందనం స్కీం కింద కుటుంబంలో ఎంతమంది పిల్లలున్నా అందరికీ ఆర్థిక సాయం అందించాం. స్త్రీశక్తి పథకం ద్వారా ఇప్పటి వరకూ 43.5 కోట్ల ప్రయాణాలు జరిగాయి. దీపం 2.0 ద్వారా ఏడాదికి 3 సిలెండర్లు ఉచితంగా మహిళలకు అందిస్తున్నాం. అన్నదాత సుఖీభవ ద్వారా రూ.20 వేల రూపాయలు మూడు విడతల్లో రైతులకు అందిస్తున్నాం. అన్న క్యాంటీన్లను అన్ని నియోజకవర్గాల్లోనూ ఏర్పాటు చేస్తున్నాం. సమాజంలో ఆర్థికంగా వెనుకబడి ఉన్న వారందరినీ ఆదుకునేలా సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్నాం. పీ4 ద్వారా భవిష్యత్‌లో మంచి ఫలితాలు వస్తాయి. సంపద ఉంటేనే ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయగలం... సంపద పంచగలం. అందుకే జీరో పావర్టీ ద్వారా పేదరిక నిర్మూలన కార్యక్రమాన్ని రాష్ట్రంలో చేపట్టాం. అట్టడుగు స్థాయిలో ఉన్న వారికి చేయూత అందించేందుకు పీ4 కార్యక్రమం. పేదరిక నిర్మూలనకు సంబంధించి దేశంలోనే ఇది అత్యుత్తమ మోడల్."అని సీఎం చంద్రబాబు చెప్పారు.

**పీపీపీతోనే ప్రగతి... పురోగతి..** "పీపీపీ వల్ల సంపద సృష్టి జరుగుతోంది. రోడ్లు, పోర్టులు, ఎయిర్ పోర్టులు ఈ విధానంలోనే నిర్మితం అవుతున్నాయి. పీపీపీ విధానంలో ప్రాజెక్టు నిర్మించి నిర్వహిస్తారు. నిర్దిష్ట కాలపరిమితి తర్వాత ప్రభుత్వానికి అప్పగిస్తారు. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నాం. క్వాంటం నైపుణ్యాల కోసం కోర్సు నిర్వహిస్తుంటే 60 వేల మందికి పైగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ప్రస్తుతం ఇంధన రంగంలో ట్రాన్సిషన్ సమయం నడుస్తోంది. హరిత ఇంధనానికి డిమాండ్ ఉంది. గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తికి సంబంధించి ఏపీ, మహారాష్ట్ర ఓ మోడల్ అవుతాయి. ఏపీలో ప్రొజ్యూమర్ విధానంలో ఇంధన ఉత్పత్తి చేయాలని భావిస్తున్నాం. సోలార్ ప్యానళ్లను ఇళ్లపై ఏర్పాటు చేసుకుని గ్రిడ్ కు అనుసంధానిస్తాం. సంజీవని ప్రాజెక్టు ద్వారా ప్రజారోగ్య సేవలను విస్తృతం చేస్తాం. ఈ నెల 16 తేదీన బిల్ గేట్స్ రాష్ట్రానికి వస్తున్నారు. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో డిజిటల్ హెల్త్ రికార్డులను తయారు చేసి వ్యక్తిగత ఔషధాలను కూడా అందించే అవకాశం ఉంది.


సంజీవని ప్రాజెక్టుపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యతను ఎమ్మెల్యేలు తీసుకోవాలి. జనాభా నిర్వహణపై ఈ అసెంబ్లీ సెషన్లోనే పాలసీ తెస్తాం. డెమో గ్రాఫిక్ డివిడెండ్ ను సమర్థంగా వినియోగించుకోవడం ద్వారా సంపద సృష్టించేందుకు అవకాశం ఉంటుంది. మెగా డీఎస్సీ హామీ ఇచ్చి ఏడాది లోగానే టీచర్లకు పోస్టింగులు ఇచ్చాం. కానిస్టేబుళ్ల నియామకాలు కూడా పూర్తి చేసి స్టైఫండ్ ను రూ.4,500 నుంచి రూ.12,500కు పెంచాం. భూమి ఇవ్వకుండా, ప్రోత్సాహకాలు ఇవ్వకుండా పరిశ్రమలు, ఉద్యోగాలు ఎలా వస్తాయి...? ప్రముఖ పరిశ్రమలకు భూములు ఇస్తుంటే కొందరు వివాదం చేసే ప్రయత్నం చేస్తున్నారు. పరిశ్రమలను ప్రోత్సహించేలా ఎస్క్రో ఖాతా ఏర్పాటు చేస్తున్నాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తో వేగంగా అనుమతులు ఇస్తున్నాం. దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25.6 శాతం ఏపీకే వచ్చాయంటే ఏపీ బ్రాండ్ విలువ ఏమిటో అందరూ అర్థం చేసుకోవాలి. గత పాలకుల వేధింపుల కారణంగా అమర్ రాజా బ్యాటరీస్ పొరుగు రాష్ట్రానికి వెళ్లిపోయింది. విశాఖలో గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ పరిశ్రమలు వస్తున్నాయి. అనకాపల్లిలో ఆర్సెల్లార్ మిట్టల్ కూడా స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయబోతున్నాయి. రామాయపట్నం వద్ద బీపీసీఎల్ కూడా రూ.70 వేల కోట్లతో రిఫైనరీని ఏర్పాటు చేస్తోంది. భాగస్వామ్య సదస్సులో రూ.13.5 లక్షల కోట్ల పెట్టుబడులు 610 ఎంఓయులు చేసుకున్నాం. మొత్తంగా రూ.20 లక్షల కోట్ల పెట్టుబడుల ద్వారా 23 లక్షల ఉద్యోగాలు వస్తాయి. 20 లక్షల ఉద్యోగాలను ఐదేళ్లలో ఇస్తామన్న హామీని నిలబెట్టు కుంటాం."అని సీఎం స్పష్టం చేశారు.

**24 గంటల్లో ధాన్యం కొనుగోళ్లకు చెల్లింపులు జరుపుతున్నాం...** "గత పాలకులు సమర్థంగా నీటి నిర్వహణ చేపట్టలేదు. ఎన్టీఆర్ హంద్రీనీవా, గాలేరు-నగరి, తెలుగు గంగ లాంటి ప్రాజెక్టులతో రాయలసీమలో ప్రాజెక్టులు చేపట్టారు. వచ్చే మూడేళ్లలో ఉత్తరాంధ్రలోని అన్ని ప్రాజెక్టులనూ పూర్తి చేస్తాం. పోలవరం- వంశ ధారను లింక్ చేస్తాం. ఎడమ కాలువ ద్వారా ఈ ఏడాది అనకాపల్లి వరకూ నీటిని తీసుకెళ్తాం. హంద్రీనీవా కాలువలను పూర్తి చేసి కుప్పం వరకూ నీళ్లు తీసుకువెళ్లాం. చెరువులు నింపాం. రాయచోటికి కూడా నీరు తీసుకెళ్తాం. గాలేరు నగరి ద్వారా వచ్చే ఏడాది కడపకూ నీళ్లు పారిస్తాం. పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని ఎమ్మెల్యేలు కూడా ప్రత్యక్షంగా చూడాలని కోరుతున్నాను. గత పాలకులు రాజకీయ కక్షతో పోలవరాన్ని గోదాట్లో ముంచేశారు. డయాఫ్రాం వాల్ ధ్వంసం చేశారు. ఇప్పుడు రూ. 1000 కోట్లతో మళ్లీ డయాఫ్రాం వాల్ నిర్మిస్తున్నాం. పోలవరం ప్రాజెక్టును 2027 జూన్ నెలలోగా జాతికి అంకితం చేస్తాం. ఏటా 3500 టీఎంసీల గోదావరి వరద జలాలు సముద్రంలోకి వృధాగా పోతున్నాయి. అందులో 200 టీఎంసీల నీటిని నల్లమల సాగర్ కు తరలిస్తాం. ఈ ప్రాజెక్టుకు తెలంగాణా అభ్యంతరం చెప్పటం సరికాదు. తెలుగు జాతిగా రెండు రాష్ట్రాలూ నీటిని సద్వినియోగం చేసుకోవాలి. అవసరమైతే ఈ అంశాన్ని సంప్రదింపుల ద్వారా ఓ నిర్ణయానికి రావచ్చు. ఒకటి రెండు అంశాలు పరిష్కారం అయితే కూర్చుని మాట్లాడు కుందామని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా ప్రతిపాదించారు. నల్లమల సాగర్ ప్రాజెక్టుకు అడ్డుపడటం సరికాదు. రూ. 1 లక్ష కోట్లతో రాయలసీమను ఉద్యాన హబ్ గా తయారు చేస్తాం. రూ.30 వేల కోట్ల మేర ప్రభుత్వ నిధులు... రూ.70 వేల కోట్లు ప్రైవేటు పెట్టుబడులతో సీమలో హార్టికల్చర్ అభివృద్ధి చేస్తాం. ప్రస్తుతం ఏడాదికి 400 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా పండ్ల ఉత్పత్తి జరుగుతోంది. భవిష్యత్తులో 1000 లక్షల మెట్రిక్ టన్నుల ఉద్యాన ఉత్పత్తులకు కేంద్ర స్థానంగా రాయలసీమ ఎదుగుతుంది. అక్వా కల్చర్ గత పాలనలో ఒడిదుడుకులు ఎదుర్కొంది. రూ.1.50 యూనిట్ చొప్పున విద్యుత్ ను ఆక్వాకు ఇస్తున్నాం. ప్రపంచంలోనే అత్యుత్తమ ఆక్వా కల్చర్ హబ్ గా మన ప్రాంతం తయారవుతుంది. ధాన్యం కొనుగోలు చేసి 24 గంటల్లో డబ్బులు చెల్లించింది కూడా కూటమి ప్రభుత్వమే. కోకోనట్, కోకో, కాఫీ లాంటి పంటలపై కేంద్రం దృష్టి సారించింది. దీనిపై మరింత శ్రద్ధ పెట్టి వ్యాల్యూ అడిషన్ చేసేలా చర్యలు తీసుకుంటాం. ఏపీలో రైతుల ఆత్మహత్యలను నివారించేలా చర్యలు చేపడుతున్నాం. ప్రతీ ఘటననూ ఆడిట్ చేయిస్తాం. విద్యార్థులు కూడా ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు ఎదుర్కోవాలి. ఆత్మహత్యలు దేనికీ పరిష్కారం కాదు."అని సీఎం చెప్పారు.

**హెలిపాడ్ కోసం భూమి ఇవ్వలేదని వివాదంలోకి నెట్టేశారు...** "లాజిస్టిక్స్ రంగంలో పెనుమార్పులు సాధించేలా నిర్ణయం తీసుకుంటున్నాం. రైల్వే రంగంలో రూ.3 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులు చేపట్టేలా ప్రయత్నాలు జరుగుతున్నాయి. రెండేళ్లలో ఇచ్ఛాపురం నుంచి దిగువ వరకూ నాలుగు లేన్ల ట్రాక్ వచ్చే అవకాశం ఉంది. తద్వారా కార్గో, ప్రయాణికుల మార్గాలు విస్తృతం అవుతాయి. జాతీయ రహదారులు కూడా పెద్దఎత్తున నిర్మించేలా కేంద్రం ప్రాజెక్టులు ప్రతిపాదించింది. డబుల్ ఇంజన్ సర్కారులో ట్రిబుల్ ఫలితాలు వచ్చేలా ప్రయత్నాలు చేస్న్?న్నాం. గ్రామీణ ప్రాంతాల్లోని రహదారులను రూ.4 వేల కోట్లతో అనుసంధానిస్తున్నారు. విద్యుత్ రంగాన్ని గత పాలకులు విధ్వంసం చేశారు. గత పాలకులు రూ. 32,166 కోట్ల భారాన్ని వినియోగదారులపై మోపారు. గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల విద్యుత్ వాడకుండానే సోలార్, విండ్ ప్రాజెక్టుల్లో రూ.9 వేల కోట్లు కట్టాల్సి వచ్చింది. ఫ్యూయల్ సర్ఛార్జి భారం రూ.12,617 కోట్ల మేర వేశారు. మొత్తంగా రూ. 1,22,422 కోట్లను గత ప్రభుత్వం విద్యుత్ బకాయిలు పెట్టి పోయింది. 78 నుంచి 90 శాతం మేర కరెంటు ఛార్జీల భారం ప్రజలపై వేశారు. మేం విద్యుత్ ఛార్జీలు పెంచబోమని చెప్పాం దానికి కట్టుబడి ఉన్నాం. రూ.4,860 కోట్ల ట్రూ అప్ భారాన్ని ప్రభుత్వమే భరిస్తోంది. వచ్చే మూడేళ్ల లోనూ విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ ఇస్తున్నాం. గత పాలనలో ల్యాండ్ రికార్డులన్నీ అస్తవ్యస్తం చేసేశారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి భూ వివాదాలకు సంబంధించిన ఫిర్యాదులే మాకు అందాయి. అడిగిన భూములు ఇవ్వకపోతే వాటిని 22ఏలో పెట్టేశారు. చట్టాలు చేసిన ముఖ్యమంత్రే నాడు చట్టవ్యతిరేక కార్యక్రమాలు పాల్పడ్డారు. బాధితులు ఇంక ఎవరికి చెప్పుకుంటారు...? తాడేపల్లి ప్యాలస్ సమీపంలో హెలిప్యాడ్ కట్టడం కోసం ఓ భూమి అడిగారు. ఆ భూమి ఇవ్వకపోతే బలవంతంగా 22ఏలో పెట్టేశారు. గత పాలకులు రూ.33 లక్షలతో హెలిపాడ్, అప్రోచ్ రోడ్ నిర్మాణం కోసం జీవో ఇచ్చేశారు. మదనపల్లిలోని ఆర్డీఓ ఆఫీసులో రెవెన్యూ రికార్డులు తగులబెట్టారు. వాళ్లు చేసిన పాపం కడగడానికే ఏడాది సమయం పట్టింది. 2026లో ఈ రెవెన్యూ రికార్డులన్నీ ప్రక్షాళన చేసి రాజ ముద్రతో పాస్ పుస్తకాలు జారీ చేస్తాం. ప్రతీ ఒక్కరి భూమికి భద్రత ఇచ్చేలా కార్యాచరణ చేపడుతున్నాం. గత పాలకులు ఇసుకను కూడా దోపిడీ చేశారు. దానిని పరిష్కరిస్తూ ఉచిత ఇసుక పాలసీని పటిష్ఠంగా అమలు చేస్తున్నాం. మద్యం వ్యవహారంలోనూ ప్రజల ప్రాణాలను పణంగా పెట్టారు. రూ.3200 కోట్ల మేర మద్యం కుంభకోణానికి పాల్పడ్డారు. ఏపీలో గత పాలనలో జరిగిన మద్యం స్కాంపై కోర్టులు కూడా సీరియస్ అయిన పరిస్థితి. మెరుగైన మద్యం పాలసీ తెచ్చాం. హోలో గ్రామ్, బ్యాచ్ నెంబర్ సహా భద్రతా ఫీచర్లతో ఎక్కడా నకిలీకి ఆస్కారం లేకుండా చేస్తున్నాం." అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

# పాలక మండళ్లు బాధ్యతగా ఉంటే ఆలయాల్లో అపచారాలు జరగవు

- గత పాలక మండలి బాధ్యతగా వ్యవహరిస్తే తిరుమలలో అపచారాలు జరిగేవి కాదు
- కూటమి ప్రభుత్వం ఆలయాల అభివృద్ధి, ధర్మ పరిరక్షణకు కట్టుబడి ఉంటుంది
- శ్రీకాళహస్తి గిరిప్రదక్షణ మార్గాన్ని వర్చువల్ గా ప్రారంభించిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్







**అమరావతి,కలంకౌంటర్ :** పాలక మండళ్లు బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తే దేవాలయాల్లో అపచారాలు జరగవని, రాజకీయాలకు అతీతంగా దేవాలయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత పాలక మండళ్లపై ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో తిరుమలలోనే ఎన్నో అపచారాలు జరిగాయన్నారు. నాటి పాలక మండలి బాధ్యతగా వ్యవహరిస్తే తప్పులు జరిగేవి కాదని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన ఆలయ పాలక మండళ్లు గత ప్రభుత్వంలో జరిగిన తప్పులు, అపచారాలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నూతనంగా నిర్మించిన శ్రీకాళహస్తి గిరిప్రదక్షణ రోడ్డును వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం నుంచి వర్చువల్ గా శుక్రవారం ఉదయం ప్రారంభించారు. సుమారు రూ. 10 కోట్ల అంచనా వ్యయంతో గిరి ప్రదక్షణ రోడ్డును నిర్మించారు. రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి , శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి , తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు , దేవాదాయ శాఖ కార్యదర్శి డాక్టర్ హరి జవహర్ లాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "మన ఆలయాలు నాగరికతకు చిహ్నాలు. మన కళలు, మన వారసత్వం, మన సంస్కృతి, ధర్మ పరిరక్షణ ఆలయాలతో ముడిపడి ఉన్నాయి. అరుణాచలంలో గిరిప్రదక్షణ చేస్తారు అని తెలుసు. నాకు గిరిప్రదక్షణ చేయాలని చాలా కోరిక ఉంది. దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆహ్వానం మేరకు, భక్తుల కోరిక మేరకు త్వరలో శ్రీకాళహస్తి క్షేత్రాన్ని సందర్శించి కచ్చితంగా స్వామి, అమ్మవార్లను దర్శించుకుంటాను. శివరాత్రికి రెండు రోజుల ముందు ఈ శ్రీకాళహస్తి గిరి ప్రదక్షణ మార్గాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉంది. గత ప్రభుత్వం ఆలయాల పరిరక్షణ అంశాన్ని చాలా నిర్లక్ష్యం చేసింది. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత దేవాదాయ మంత్రిగా రామనారాయణ రెడ్డి బాధ్యతలు స్వీకరించాక ఆలయాల పరిరక్షణను ఎంతో బాధ్యతగా ముందుకు తీసుకువెళ్తున్నాం. నిరాదరణకు గురైన ఎన్నో ఆలయాలను అభివృద్ధి చేస్తున్నారు. భక్తులు కోరుకుంటే ఏజెన్సీలో కూడా ఆలయాలు నిర్మించాలన్న ఆయన గొప్ప సంకల్పానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

**శివరాత్రి తర్వాత గిరిప్రదక్షణ మార్గంలో మొక్కలు నాటుతాం..** శ్రీకాళహస్తి గిరిప్రదక్షణ మార్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రూ. 10 కోట్లు వెచ్చించి సిమెంటు రోడ్డు నిర్మించాం. 22 కిలోమీటర్ల గిరి ప్రదక్షణ మార్గాన్ని మరింత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. అటవీ శాఖ ఆధ్వర్యంలో గిరిప్రదక్షణ మార్గానికి ఇరు వైపులా మొక్కలు నాటే కార్యక్రమానికి శివరాత్రి బ్రహ్మోత్సవాల అనంతరం శ్రీకారం చుట్టబోతున్నాం. శ్రీకాళహస్తి గిరిప్రదక్షణ ద్వారా ప్రతి భక్తుడికి కైలాసగిరి ప్రదక్షణ చేసిన పుణ్యఫలం దక్కాలని ఈ సందర్భంగా మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. రూ. 40 కోట్లతో 22 ప్రధాన ఆలయాలకు రోడ్లు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మార్గ నిర్దేశకత్వంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి ప్రతి అడుగులో మన సనాతన ధర్మ ఔన్నత్యాన్ని పరిరక్షించేందుకు కృషి చేస్తూ.. ఆలయాలు, ఆలయాలకు వెళ్లే రోడ్లను అభివృద్ధి చేస్తున్నాం. ఆ ప్రక్రియలో భాగంగా దేవాదాయశాఖ సహకారంతో ఏలూరు జిల్లా ఐ.ఎస్. జగన్నాథపురంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయం ఉన్న కొండపైకి వెళ్లే ఘాట్ రోడ్డు రూ. 3 కోట్ల 70 లక్షల వ్యయంతో నిర్మాణం చేపట్టాం. ప్రముఖ శైవ క్షేత్రం కోటప్పకొండ పరిసరాల్లో రోడ్ల నిర్మాణం చేపట్టాం. ఇటీవల కోటప్పకొండ నుంచి కొత్తపాలెం గ్రామం వైపు వెళ్లే రోడ్డును సుమారు రూ. 4 కోట్లతో తో నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చాం. వాడపల్లి ఏడువారాల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం గోదావరి కరకట్ట వెంబడి రోడ్డు నిర్మాణానికి రూ. 6 కోట్ల సాస్కీ నిధులు మంజూరు చేశాం. ఉపాధి హామీ పథకం, పంచాయతీరాజ్, సాస్కీ నిధులతో రూ. 40 కోట్లకు పైగా వెచ్చించి సుమారు 22 ప్రధాన దేవాలయాలకు రోడ్డు వసతి కల్పిస్తున్నాం. మరెన్నో చిన్న ఆలయాలకు రవాణా సౌకర్యాన్ని కూడా అభివృద్ధి చేస్తున్నాం. నూతన శ్రీకాళహస్తి ట్రస్ట్ బోర్డు ఆధ్వర్యంలో అరుణాచలం మాదిరి ప్రతి పౌర్ణమికీ ప్రత్యేకంగా శ్రీకాళహస్తి కైలాసగిరి ప్రదక్షణ నిర్వహించాలని సూచిస్తున్నాం. కూటమి ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికీ, సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణకు కట్టుబడి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నుంచి వర్చువల్ గా తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, శ్రీకాళహస్తి ఆలయ పాలక మండలి ఛైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, రాష్ట్ర హస్త కళల నైపుణ్యాభివృద్ధి సంస్థ ఛైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, తిరుపతి ఫారెస్ట్ కన్జర్వేటర్ సెల్వం, డీఎఫ్ఓ సాయిబాబా, శ్రీకాళహస్తి ఆలయ ఈవో బాపిరెడ్డి, ఆలయ పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

# సాగరమాల ద్వారా హార్బర్ల ఆధునీకరణ

● ఫిష్ ల్యాండింగ్ సెంటర్ల అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం దృష్టి ● ముత్యాలమ్మపాలెం మినీ జెట్టీపై CICEF ప్రీ-ఫీజిబిలిటీ అధ్యయనం ● శాసనసభలో ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ప్రశ్నకు సమాధానం చెప్పిన వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**అమరావతి,కలంకౌంటర్ :** PMMSY (ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన), సాగరమాల వంటి కేంద్ర పథకాల సహకారంతో రాష్ట్రంలోని ఫిషింగ్ హార్బర్లను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఆధునీకరిస్తున్నామని వ్యవసాయ,మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభలో పెందుర్తి శాసన సభ్యులు పంచకర్ల రమేష్ బాబు పరవాడ మండలంలోని ముత్యాలమ్మపాలెం గ్రామంలో మినీ జెట్టి / ఫిష్ ల్యాండింగ్ సెంటర్ నిర్మాణం అంశంపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలో కోస్తా ప్రాంత అభివృద్ధి, ఫిషింగ్ హార్బర్లు, ఫిష్ ల్యాండింగ్ సెంటర్ల స్థితిగతులు, ముత్యాలమ్మపాలెం ప్రాజెక్ట్ పురోగతి గురించి స్పష్టత ఇవ్వాలని ఆయన కోరారు. దీనికి సమాధానంగా వ్యవసాయ,మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రాష్ట్రానికి 12 కోస్తా జిల్లాల్లో కలిపి 1053.07 కి.మీ తీరప్రాంతం ఉండగా, 350 ల్యాండింగ్ సెంటర్లు, ఫిషింగ్ హార్బర్లు గుర్తించబడ్డాయని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో 10 ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం చేపట్టామని, 2020 సంవత్సరం జులై 15 నుంచి ఫిషింగ్ హార్బర్లు మత్స్యశాఖ నుంచి పెట్టుబడులు, మౌలిక వసతుల శాఖకు బదిలీ అయ్యాయని పేర్కొన్నారు. తొలి దశలో జువ్వలదిన్నె, ఉప్పాడ, మచిలీపట్నం, నిజాంపట్నం హార్బర్లు నిర్మాణంలో ఉండగా, రెండో దశలో బుడగట్లపాలెం, పూడిమడక, కొత్తపట్నం, వోడరేవు హార్బర్లు ప్రతిపాదనలో ఉన్నాయని తెలిపారు. PMMSY, సాగరమాల, విశాఖపట్నం పోర్ట్ అథారిటీ సహకారంతో విశాఖ హార్బర్ ఆధునీకరణ పనులు రూ.178.51 కోట్లతో కొనసాగుతున్నాయని, కాకినాడ హార్బర్ ఆధునీకరణకు రూ. 58.95 కోట్లతో DPR సిద్ధం చేయడానికి CICEF అంగీకరించిందని వివరించారు. అలాగే ఫిష్ ల్యాండింగ్ సెంటర్ల విషయంలో అంతర్వేది పల్లిపాలెం, గుండయపాలెంలో జెట్టీ సౌకర్యాలతో కార్యకలాపాలు సాగుతున్నాయని, భావనపాడు ఖీజకు నది ముఖద్వారం స్థిరీకరణ కోసం అవసరమైన సాంకేతిక చర్యలను ఖ్రావీదీకు తెలియజేశామని చెప్పారు. PMMS కింద రూ.126.91 కోట్లతో దొండువాక, ఉప్పలంక, భీమిలి, రాజయ్యపేట, చింతపల్లి, రాయదరువులో FLC\ అభివృద్ధి టెండరింగ్ దశలో ఉందన్నారు. మచిలీపట్నం, బియ్యపుతిప్ప FLC పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం ప్రాంతానికి సంబంధించి ప్రజల అభ్యర్థన మేరకు CICEF ద్వారా ప్రీ-ఫీజిబిలిటీ అధ్యయనాలు నిర్వహించబడినట్లు, తుది నివేదికలు అందాల్సి ఉన్నాయని మంత్రి స్పష్టం చేశారు. నివేదికలు వచ్చిన వెంటనే సాంకేతిక సాధ్యత ఆధారంగా మినీ జెట్టి / ఫిష్ ల్యాండింగ్ సెంటర్ నిర్మాణంపై తదుపరి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం కోస్తా ప్రాంత మత్స్యకారుల జీవనోపాధి మెరుగుదలకు కట్టుబడి ఉందని, అవసరమైన అన్ని మౌలిక వసతులు దశలవారీగా అభివృద్ధి చేస్తామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో చేపట్టిన ఈ ఆధునీకరణ కార్యక్రమాలు పూర్తయ్యాక కోస్తా ప్రాంతాల్లో మత్స్యరంగానికి కొత్త ఊపొస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# గవర్నర్ ను కలిసిన డిప్యూటీ సీఎం





**అమరావతి,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్ ని విజయవాడలోని లోక్ భవన్లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బడ్జెట్ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపారు.

# నియోజకవర్గ కీలక అభివృద్ధికి సీఎం ఆదేశాలు

● చంద్రబాబుతో చర్చించిన అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ● ఔట్ ఫాల్ స్లూయిజుల నిర్మాణానికి సాస్కి నిధుల మంజూరుకు చంద్రబాబు ఆదేశం ● పర్యాటక అభివృద్ధికి ఘంటసాల శయన బుద్ధ ప్రాజెక్టు పూర్తికి సీఎం ఆదేశాలు ● విజయవాడ- పులిగడ్డ కరకట్ట రోడ్డు అభివృద్ధికి సీఎం హామీ ● అనాధిన, 22ఏ భూములపై సమగ్ర నివేదికకు జిల్లా కలెక్టరుకు ఆదేశం



**అవనిగడ్డ,కలంకౌంటర్ :** ఔట్ ఫాల్ స్లూయిజుల పునర్నిర్మాణానికి సాస్కి నిధులు విడుదల చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించినట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. సీఎం చంద్రబాబు రాజధానిలో నిర్వహించిన కృష్ణాజిల్లా ఎమ్మెల్యేల సమావేశంలో వారి దృష్టికి అవనిగడ్డ నియోజకవర్గ ఔట్ ఫాల్ స్లూయిజుల సమస్యను తీసుకువెళ్లగా, ఆయన తక్షణమే స్పందించి ఔట్ ఫాల్ స్లూయిజుల పునర్నిర్మాణానికి సాస్కి నిధులు విడుదల చేయాలని అధికారులను ఆదేశించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అవనిగడ్డ నియోజకవర్గంలో కీలకమైన సమస్య పరిష్కారానికి నిధులు మంజూరు కోరిన వెంటనే ఆమోదం తెలిపిన సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ధన్యవాదములు తెలిపారు. కృష్ణానది పక్కన పులిగడ్డ నుంచి విజయవాడ వరకూ ఉన్న కరకట్ట డబుల్ లైన్ రోడ్డుకు అవసరమైన మరమ్మత్తులు చేయించాలని కోరగా సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించి నిధుల మంజూరుకు హామీ ఇచ్చారని తెలిపారు. ఘంటసాల గ్రామ పర్యాటక రంగాభివృద్ధికి కీలక అవసరమైన శయన బుద్ధ ప్రాజెక్టు పూర్తి చేయాల్సిన ఆవశ్యకతను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ సీఎం చంద్రబాబుకు వివరించగా తగిన నిధుల మంజూరుకు సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని అనాధీన భూములు, 22ఏ భూమిల సమస్యలు పరిష్కారం కోసం సమగ్ర నివేదిక తయారు చేయాలనీ కోరగా, కృష్ణా జిల్లా సమగ్ర నివేదిక తయారు చేయాలని జిల్లా కలెక్టర్ బాలాజీకి ఆదేశించారని తెలిపారు. నియోజకవర్గంలో కీలక సమస్యల పరిష్కారం కోసం సీఎం చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ చూపి నిధుల విడుదలకు ఆమోదం తెలపటం పట్ల నియోజకవర్గ ప్రజల తరపున ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ధన్యవాదములు తెలిపారు.

# నగరంలో అనధికారిక వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు..

● బి.పి.ఎస్., ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల పరిష్కారానికై కంట్రోల్ నెంబర్ ఏర్పాటు.
● అనధికారిక ఇంటి పన్నులు మార్పు చేసిన వారిపై చర్యలు తీసుకుంటున్నాం.
● సమస్యల పరిష్కారానికై కంట్రోల్ నెంబర్ : 0877- 2256766.9000822909



**తిరుపతి,కలంకౌంటర్ :** నగరంలో తోపుడు బండ్లు, పండ్లు, పూలు, కూరగాయలు విక్రయించే వారి వద్ద ఎవరైనా అనధికారిక వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, సమస్యల పరిష్కారం కొరకు కంట్రోల్ నెంబర్ 0877- 2256766, 9000822909 కమిషనర్ ఎన్.మౌర్య హెచ్చరించారు. నగరంలోని ఇందిరా ప్రియదర్శిని కూర గాయల మార్కెట్ టెండర్ దారుడు సకాలంలో నగదు చెల్లించనందున టెండర్ రద్దు చేశారని తెలిపారు. కావున మార్కెట్ కు సంబందించిన వసూళ్లు నగరపాలక సంస్థ సిబ్బంది చేస్తున్నారని తెలిపారు. ప్రయివేట్ వ్యక్తులు ఎవ్వరూ కూడా నగరంలో పన్నులు పండ్లు, కూరగాయలు, పూలు, తోపుడు బండ్ల వారి వద్ద నగదు వసూలు చేయరాదనీ తెలిపారు. నగరపాలక సంస్థ సిబ్బంది కాకుండా ప్రయివేట్ వ్యక్తులు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**బి.పి.ఎస్, ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల పరిష్కారానికి కంట్రోల్ నెంబర్..** బి.పి.ఎస్, ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక కంట్రోల్ నెంబర్లు 0877- 2256766, 9000822909 ఏర్పాటు చేశామని తెలిపారు. ఎవరి దరఖాస్తులు ఎక్కడ ఉన్నాయి, ఎన్ని రోజుల్లో క్లియర్ అవుతాయి వంటి సమాచారం ఎప్పటికప్పుడు తెలిపేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే అవసరమైన పత్రాల సమాచారం కూడా అందించి త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలే స్వయంగా ఆన్లైన్ ద్వారా బి.పి.ఎస్. ధరఖాస్తులు చేసుకునేలా అవకాశం కల్పించిందని తెలిపారు. డ్రాయింగ్ తయారు చేసి ధీూా దరఖాస్తు దాఖలు చేయుటకు మీ దగ్గరలోని సచివాలయ ప్లానింగ్ సెక్రటరీని సంప్రదించాలని, డ్రాయింగ్ తయారికి ఎటువంటి ఫీజు చెల్లించాల్సిన అవసరము లేదని తెలిపారు.

**అనధికారిక ఇంటి పన్నులు మార్పు చేసిన వారిపై చర్యలు తీసుకుంటున్నాం..** నగరపాలక సంస్థ పరిధిలో కొంతమంది ఇంటి యజమానులు ఎటువంటి పత్రాలు సమర్పించకుండా పన్నులు మార్చుకున్న, మార్చిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నగరపాలక సంస్థ వెబ్ సైట్ లో మార్పుదల చేసినట్లు గుర్తించామని తెలిపారు. దీనిపై విచారణ చేయాలని సైబర్ క్రైమ్ అధికారులకు, పిర్యాదు చేశామని తెలిపారు. ఇంటి పన్నులు మార్పుదల చేసిన చేసుకున్న ఇంటి యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఎస్పీ కి పిర్యాదు చేశామని తెలిపారు. వెబ్ సైట్ లో పేర్లు మార్చిన సిబ్బంది పై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. బిపిఎస్, ఎల్.ఆర్.ఎస్. ధరఖాస్తుల నమోదు, మార్కెట్ లో అనదికారిక వసూళ్లు, ఇంటి పన్నుల మార్పు తదితరాలకు సిబ్బంది ఎవరైనా నగదు అడిగినా, నగరపాలక సంస్థ లోశాఖపరమైన సమస్యలు ఉంటే హెల్ప్ లైన్ నెంబర్ 0877- 2256766, 9000822909 ను సంప్రదించాలని కమిషనర్ తెలిపారు.

# కలెక్టర్ సమీక్ష..







**రేపల్లె,కలంకౌంటర్ :** రేపల్లె మండలం,ఆరవపల్లి గ్రామం నందు ఉన్న శ్రీ బాలకోటేశ్వర స్వామి దేవస్థానము నందు మహాశివరాత్రి మహోత్సవ ములో బాగంగా మహాశివరాత్రి పండుగకు ముందస్తు ఏర్పాట్లు పై ఆలయ కమిటీ సభ్యులు మరియు డివిజన్ మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్. ఈ సమావేశంలో అనగాని శివ ప్రసాద్ ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ కెసిజిఎఫ్ పొట్టి శ్రీరాములు అధ్యక్షురాలుగా కొమ్మూరి విజయదుర్గ !





**పెడన,కలంకౌంటర్ :** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అనుబంధ సంస్థ వాసవి క్లబ్ కేసి జిఎఫ్ పొట్టి శ్రీరాములు పెడన కార్యవర్గ సమావేశం స్థానిక శ్రీ వాసవి ప్రార్ధన మందిరములో జరిగినది. ఈ సమావేశమునకు విచ్చేసిన ముఖ్య అతిథి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అసోసియేట్ ప్రధాన కార్యదర్శి అన్నం సాయి సునీత తదితరలకు శ్రీ వాసవి క్షేత్రం ఆలయ ప్రధాన అర్చకులు స్వర్ణ సాయిబాబు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పెడన పట్టణ వాసవి క్లబ్ కేసిజిఎఫ్ పొట్టి శ్రీరాములు పెడన అధ్యక్షురాలుగా కొమ్మూరి విజయదుర్గ ప్రధాన కార్యదర్శిగా జవాజ మాధవి కోశాధికారిగా తమ్మన అన్నపూర్ణ గౌరవ సలహాదారులుగా కొల్లూరి మంజులత ఉపాధ్యక్షురాలుగా తమన లక్ష్మీ తయారు కార్యదర్శిగా ఆలపాటి లక్ష్మి పిఆర్ఓ గా కొల్లూరి పద్మ తదితరులచే వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కృష్ణాజిల్లా గవర్నర్ మాజేటి హరిప్రసాద్ వైస్ గవర్నర్ మోటమర్రి గోపాలకృష్ణ రీజియన్ సెక్రెటరీ టి రంగనాయకులు జాయింట్ క్యాబినెట్ సెక్రటరీ వలివేటి లక్ష్మి తదితరులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ కేసిజిఎఫ్ పొట్టి శ్రీరాములు పెడన కార్యవర్గ సభ్యులు భవిరిశెట్టి వీర రాఘవయ్య లక్ష్మీ వృద్ధ దంపతులకు నెల రోజులకి సరిపడా నిత్యవసరం వస్తువులు 2000 రూపాయలు నగదును అందజేశారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) వ్యవస్థాపకులు డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్న ) మాట్లాడుతూ 2025 సంవత్సరంలో వాసవి క్లబ్ పెడన అధ్యక్షురాలు కొమ్మూరి విజయదుర్గ నాయకత్వంలో నేతృత్వంలో నిర్వహించిన పలు సేవా కార్యక్రమాలకు గాను కృష్ణా జిల్లాలో ఉత్తమ ద్వితీయ సంఘంగా గుర్తింపు పొంది జాతీయస్థాయిలో అవార్డు అందుకుని పెడనకు మంచి పేరు తీసుకువచ్చారని ప్రశంసించారు. 2026వ సంవత్సరానికి పి ఎస్ టి లుగా రెండోసారి ఎన్నికైన కొమ్మూరి విజయదుర్గ జవాజి మాధవి తమ్మన అన్నపూర్ణ లకు పూల మొక్కలను ఇచ్చి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు ఆప్స్ వ్యవస్థాపకులు డా. కొల్లూరి. ఈ కార్యక్రమంలో వి ఎన్ మాజేటి షర్మిల వాసవి క్లబ్ పెడన కార్యవర్గ సభ్యులు కొమ్మూరి చంద్రశేఖర్ జవ్వాజి ధర్మారావు జల్లూరి శిరీష దేసు లక్ష్మి కొమ్మూరి సుమన కొల్లిపర సుందరి కొత్త కొత్త ప్రసన్నలక్ష్మి ఆచంట ఉష కొత్త కుమారి సమయ మంత్రి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# మహా శివరాత్రి సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు - జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్





**విజయనగరం,కలంకౌంటర్ :** విజయనగరం జిల్లా నెల్లిమర్ల పోలీసు స్టేషన్ను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ సందర్శించి, పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. క్షేత్ర స్థాయిలో ప్రజలకు సైబరు మోసాల నియంత్రణ పట్ల అవగాహన కల్పించాలని, అందుకు క్షేత్ర స్థాయిలో దత్తత గ్రామ పోలీసులు, మహిళ సంరక్షణ పోలీసుల సేవలను విస్తృతంగా వినియోగించుకోవాలని అధికారులను జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ పోలీసు స్టేషను పరిసరాలు ఆహ్లాదకంగా, పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పోలీసు స్టేషనుకు వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తించాలని, వారు చెప్పే విషయాలను శ్రద్ధగా విని, వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. సైబరు మోసాల నియంత్రణ పట్ల క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఇందుకు దత్తత గ్రామాలను కేటాయించిన పోలీసు సిబ్బంది, సంబంధిత మహిళా సంరక్షణ పోలీసుల సేవలను వినియోగించుకోవాలన్నారు. శివరాత్రి పండగ సందర్భంగా రామతీర్ధంకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, భక్తులందరూ స్వామివారిని దర్శనం చేసుకొనే విధంగా క్యూ లైన్లను ఏర్పాటు చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. స్మార్ట్ పోలీసింగుతో ప్రజలకు మెరుగైన సేవలందించాలని, సాంకేతికతను సమర్ధవంతంగా వినియోగించుకోవాలన్నారు. పోలీసుశాఖ వినియోగిస్తున్న టెక్నాలజీ పట్ల ప్రతీ పోలీసు అధికారి, సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని, టెక్నాలజీని నేర్చుకొనేందుకు కృషి చెయ్యాలన్నారు. పోలీసు స్టేషను పరిధిలో ఎక్కువ సిసి కెమెరాలను అమర్చాలని, గస్తీ, పెట్రోలింగును ముమ్మరం చేయాలని, రహదారి ప్రమాదాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. పోలీసు స్టేషను పరిధిలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసేందుకు సంబంధిత అధికారులతోపాటు, సిబ్బంది కూడా కృషి చెయ్యాలన్నారు. సిసి కెమెరాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేసిన పోలీసు సిబ్బందిని ప్రోత్సహిస్తామని, రివార్డులను అందజేస్తామన్నారు. పోలీసు స్టేషనులో రికార్డులు, సిడి ఫైల్స్ను, హిస్టరీ షీట్లు, నాన్ బెయిలబుల్ వారంట్లను జిల్లా ఎస్పీ సమీక్షించి, వాటిని తనిఖీ చేసారు. మహిళలు, బాలలు, సైబరు, రహదారి భద్రత పట్ల ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని, నిరంతరం అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. డయల్ 100/112 ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని, సంఘటనా స్థలంకు వెంటనే చేరుకొని, సమస్య పరిష్కారానికి కృషి చేయాలని అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ ఆదేశించారు. రహదారి భద్రతకు ప్రాధాన్యత కల్పిస్తూ ప్రతీ ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించే విధంగా అవగాహన కల్పించా లన్నారు. పోలీసు స్టేషన్లులో దర్యాప్తులో ఉన్న వివిధ కేసులు కేసు డైరీలను, రికార్డులను జిల్లాఎస్పీ పరిశీలించి, ఆయా కేసుల్లో దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేయాలని, అధికారులకు జిల్లా ఎస్పీ దిశా నిర్దేశం చేసారు. నెల్లిమర్ల పోలీసు స్టేషను సిబ్బందితో జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మమేకమై, వారి సమస్యలను తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు చేపట్టడంతోపాటు, వారు నిర్వర్తించాల్సిన విధుల గురించి దిశా నిర్దేశం చేసారు. ఈ తనిఖీల్లో విజయనగరం డిఎస్పీ ఆర్.గోవిందరావు, భోగాపురం రూరల్ సిఐ జి.రామకృష్ణ, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, నెల్లిమర్ల ఎస్ఐ గణేష్, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక సేవకుడికి చిరు సత్కారం



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ చైర్మన్ దేసు సుబ్రహ్మణ్యేశ్వర రావు వివాహ వార్షికోత్సవం సందర్భంగా మిత్ర బృందం చిరు సత్కారం చేసిన దృశ్యం.ఈ కార్యక్రమం లో పోట్టా మల్లి,చక్కా అనిల్ కుమార్, సి హెచ్ రవికుమార్, దేసు అరవింద్ పాల్గొన్నారు.

# ఆహ్వానం



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** ఉయ్యూరు తేజ డిజిటల్స్ అధినేత నేరెళ్ళ వేణు గారి కుమారుడు వివాహ మహోత్సవం ఆహ్వాన పత్రిక లు కృష్ణా జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సన్నిధి సాయి శ్రీనివాస్,కలం కౌంటర్ దినపత్రిక అధినేత రవికుమార్, నగర ప్రముఖులకు అందజేసిన ఐ వి ఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంట్రప్రగడ వీరాంజనేయులు.





# జోడుగుడుల దేవస్థానంలో మహాశివరాత్రి వేడుకలు



**మచిలీపట్నం,కలంకౌంటర్ :**మచిలీపట్నం ఈడేపల్లి జోడుగుడుల దేవస్థానంలో మహాశివరాత్రి ని పురస్కరించుకొని శనివారం స్వామివారికి అమ్మవారికి మంగళ స్నానాలులి లిఅనంతరం పెండ్లికుమారుడిగా పెండ్లి కుమార్తెగావేద పండితులచే అలంకరణ ఆదివారం ఉదయం శ్రీ స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు ఆదివారం సాయంత్రం 6 గంటలకు శివ కళ్యాణ దివ్య మహోత్సవం సోమవారం ఉదయం తొమ్మిది గంటలకు పూర్ణాహుతి రాత్రి 7 గంటల నుండి స్వామివారి ఆలయంలో ద్వాదశ ప్రదక్షణలు అనంతరం రాత్రి 9 గంటలకు స్వామివారికి పవళింపు సేవ మంగళవారం అమావాస్య సందర్భంగా శ్రీ కాలభైరవ స్వామికిఅభిషేకం అర్చనలు బుధవారం స్వామివారికి మహా అన్నప్రసాద సమర్పణ అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేసినట్లుగా ఆలయ చైర్మన్ దేవనూరి వీరబాబు తెలిపారు. భక్తులందరూ పాల్గొని జోడుగుడుల దేవస్థానంలో మహాశివరాత్రి ని పురస్కరించుకొని 14 వ తేది నుండి 18.వ తేది వరకు జరుగు స్వామి వారి సేవలో పాల్గొని తరించాలని అభివృద్ధి కమిటీ సభ్యులు భక్తులను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తోట పవన్ నాగ వెంకట దుర్గాప్రసాద్, కొండపర్తి రామాచార్యులు,చింతా శ్రీనివాసరావు,దింటకుర్తి వరప్రసాద్,జన్ను వెంకటేశ్వరావు, అద్దేపల్లి విశ్వేశ్వర శాస్త్రి, సూరగని నాగమణి, పినిశెట్టి వేణు, శాయనశివయ్య, నరహరశెట్టి రామ్ జ్యోతి,పలనీయపరెడ్డి కోటి,గంపలకృష్ణ,ఆంజనేయులు,కూనపరెడ్డిప్రసాద్ గడ్డంరాజు ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తాం

- 40 శాతం పాఠశాలలు 2 స్టార్ కంటే తక్కువగా ఉన్నాయి
- నాడు-నేడుపై చిత్తశుద్ధి ఉంటే పెండింగ్ బిల్లులు ఎందుకు చెల్లించలేదు
- ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతాం
- శాసనమండలిలో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్



**అమరావతి,కలంకౌంటర్ :** ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదు-పాయాలను మెరుగుపరుస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. 2020 నుంచి 2026 వరకు ఆర్థిక సంవత్సరాల వారీగా మనబడి నాడు- నేడు, మనబడి -మన భవిష్యత్ పథకాల కింద ఖర్చు చేసిన నిధుల వివరాలు, ఆయా పథకాల కింద పూర్తిగా అభివృద్ధి చేసిన, ఇంకా అభివృద్ధి చేయాల్సిన పాఠశాలల వివరాలపై సభ్యులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, టి.కల్పలత, ఎంవీ రామచంద్రారెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ... కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కోసం రూ.7,500 కోట్లు ఖర్చుపెట్టాల్సిన అవసరం ఉందని అధికారులు వివరించారు. ప్రతి పాఠశాలకు స్టార్ రేటింగ్ ఇవ్వాలని నేను చెప్పాను. 18 అంశాలపై స్టార్ రేటింగ్ ఇచ్చాం. స్టార్ రేటింగ్ ఇచ్చిన తర్వాత మేం గమనించింది.. సుమారు 40 శాతం పాఠశాలలు 2స్టార్ కంటే తక్కువగా ఉన్నాయి. వీటిని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఉన్నాం. క్రిటికల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ చాలా ముఖ్యం. నేను చిత్తూరు పర్యటకు వెళ్లినప్పుడు కొన్ని పాఠశాలల్లో లీక్ ప్రూఫ్ బిల్డింగ్స్ లేవు, పేయింటింగ్, బేసిక్ బెంచెస్, ఫర్నిచర్స్ లేవు. ముందు లీక్ ప్రూవ్ బిల్డింగ్స్, బెంచ్ లు, పెయింటింగ్, ఫర్నిచర్, వాటర్, టాయిలెట్స్ అందించాలనేది మేం లక్ష్యంగా పెట్టుకున్నాం. పాఠశాలల్లో పెండింగ్ వర్క్స్ ఎక్కడ ఉన్నాయో మొత్తం సమీక్ష చేస్తున్నాం. జీవో 117కు ప్రత్యామ్నాయంగా మోడల్ ప్రైమరీ స్కూల్స్ కింద తరగతికో ఉపాధ్యాయుడు విధానాన్ని తీసుకువచ్చాం. గతంలో కేవలం 3 శాతం పాఠశాలల్లో తరగతికో ఉపాధ్యాయుడు ఉంటే.. ఇప్పుడు 33 శాతానికి తీసుకువచ్చాం. దీనివల్ల కొన్ని పాఠశాలల్లో ఎక్కువ తరగతి గదుల అవసరం ఉంది. వీటన్నింటిని పరిశీలించి మేం ముందుకు వెళ్తాం. గతంలో నాడు-నేడు కింద అభివృద్ధి చేసిన 233 పాఠశాలలు మూసివేయడం జరిగింది. నిధులు అనవసరంగా వృధా చేయకూడదు. ఎక్కడ అవసరమో అక్కడ అభివృద్ధి చేయాలనే లక్ష్యం పెట్టుకున్నాం. గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ పైనా దృష్టి సారించాం. 2019 నంచి 2024 వరకు లెర్నింగ్ అవుట్ కమ్స్ లో వెనుకబడ్డాం.

**కూటమి ప్రభుత్వంలో నాడు-నేడు కింద రూ.500 కోట్లు బకాయిలు చెల్లించాం..** వైసీపీ హయాంలో నాడు-నేడుపై చిత్తశుద్ధి ఉంటే పెండింగ్ బిల్లులు ఎందుకు చెల్లించలేదు? బిల్లులు చెల్లించి ఉంటే ఇబ్బంది ఉండేది కాదు. కూటమి ప్రభుత్వంలో రూ.500 కోట్లు పెండింగ్ బిల్లులు చెల్లించడం జరిగింది. ఈ వివరాలన్నీ గత అసెంబ్లీ సెషన్స్ లో విద్యారంగంపై లఘు చర్చలో వెల్లడించాం. వైసీపీ వాకౌట్ చేయకుండా హౌస్ లో ఉంటే అన్ని ప్రశ్నలకు సమాధానాలు చెప్పేవాడిని. వాకౌట్ చేశారు కాబట్టి మీకు సబ్జెక్ట్ తెలియడం లేదు. వైసీపీ హయాంలో అద్భుతంగా పనిచేస్తే లెర్నింగ్ అవుట్ కమ్స్ ఎందుకు పడిపోయాయి? ఎఫ్ఎల్ఎన్ చూస్తే.. 84.3 శాతం మూడో తరగతి, 62.5 శాతం ఐదో తరగతి, 47 శాతం 8వ తరగతి విద్యార్థులు రెండో తరగతి పాఠ్య పుస్తకాలను చదవలేకపోయారు. అందుకే ఏఐ టూల్ ద్వారా గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ చేపట్టాం. ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలతో పోటీ పడే విధంగా తీర్చిదిద్దుతామని చెప్పారు.

# కొత్త బండి ఇచ్చి నష్ట పరిహారం చెల్లించాలి

## -జిల్లా వినియోగదారుల కమిషన్ తీర్పు



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** కృష్ణాజిల్లా వాస్తవ్యులైన బత్తుల హరినాథ్ మచిలీపట్నం జిల్లా పరిషత్ ఎదురుగా గల కాసా మోటార్స్ మచిలీపట్నం బ్రాంచ్ యందు 03.07.2024 న టీ. వి. ఎస్. ఐ క్యూబ్ ఎలక్ట్రిక్ బైక్ ను ను 1,63,000 చెల్లించి కొనుగోలు చేశారు. ఇంటికి వచ్చి బండికి ఛార్జింగ్ పెట్టగా అది ఛార్జింగ్ అవ్వడంవలేదు. వెంటనే షోరూం కి వెళ్లగా చెక్ చేసి బండికి ప్రాబ్లం ఉంది అని 3 రోజులకు అప్పచెప్పారు. అయినప్పటికీ బండి ఛార్జింగ్ అవ్వకపోవడం తో తిరిగి షోరూం కే అప్పచెప్పారు, ఎన్ని రోజులు అవుతున్న బండి సమస్య తిరకపోవడం తో మచిలీపట్టణం వినియోగదారుల కమిషన్ ను ఆశ్రయించారు. జిల్లా వినియోగదారుల కమిషన్ అధ్యక్షులు చింతలపూడి కిషోర్ కుమార్ మరియు మహిళా సభ్యురాలు శ్రీలక్ష్మి రాయల కేసు పూర్వాపరాలు పరిశీలించి క్రింది విధముగా తీర్పు ఇచ్చారు. రిపేర్ బండి కి బదులు వినియోగదారుడికి కొత్త బండి ఇవ్వాలని లేదా బండి ఖరీదు 1,63,000 బండి కొనుగోలు తేదీ నుండి 9% వడ్డీ తో చెల్లించాలని మరియు మానసిక వేదనకు గాను 25,000 లు మరియు ఖర్చుల నిమిత్తం 10,000 లు షోరూం వారు ఫిర్యాదు దారునకు చెల్లించాలని తీర్పు ఇవ్వడం జరిగింది. ఈ తీర్పును 30 రోజులలోగా అమలుచేయాలని చెప్పడం జరిగింది. వినియోగదారుడు తరఫున న్యాయవాదులు లంకిశెట్టి బాలాజీ, మద్దాల సువర్ణ రాజు కేసు వాదించారు.



# తిరుమల శ్రీవారి సేవలో ఉప్పల కుటుంబం

**తిరుమల,కలంకౌంటర్ :** కలియుగ ప్రత్యక్ష దైవం పవిత్ర క్షేత్రంగా ప్రసిద్ధమైన తిరుమల తిరుపతి స్వామి వారిని తన 29 వ వివాహా వార్షికోత్సవం వార్షికోత్సవం సందర్భంగా కుటుంబ సమేతంగా టి పి సి సి ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ , రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త ,కుటుంబ సభ్యులు.






Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com